గౌరవనీయమైన న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకర రావు

ఎమ్.ఏ.సి.ఏం.ఎ.నెం.2548/2015

మరియు

యం.ఏ.సి.యం.ఏ.ఏం.పి.నెం. 2149/2012

ఉత్తర్వు:

పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరులోని మోటారు ప్రమాద క్లెయిముల ట్రిబ్యునల్ – అయిదో అదనపు జిల్లా జడ్జి-ఫాస్ట్ ట్రాక్ కోర్టు, తేదీ 24-09-2011న ఓ.పి.నెం.513/2008లో జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలైంది.

**2.** అప్పీలు దాఖలు చేయడంలో జరిగిన (79) రోజుల జాప్యాన్ని లిమిటేషన్ యాక్ట్ 1963లోని సెక్షన్ 5 ప్రకారం మాఫీ చేయవాల్సిందిగా కోరుతూ యం.ఎ.సియంఏ. యం.పి.నెం.2149/2012 దాఖలైంది.

**3.** క్లెయిమ్ దారులు/ అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు మరియు 2,4 ప్రతివాదుల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు, ఏపీ 245827మరియు ఏపీ 16 టి.ఎక్స్ 2953 రిజిస్ట్రేషన్ నెంబరు గల ట్రాక్టర్ మరియు ట్రైలర్ రెండు వాహనాలకు సంబంధించి ఒకే ఇన్సూరర్ తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు సహితం తమ తమ వాదనలు వినిపించారు. మూడో ప్రతివాది, ఆటో నంబరు. ఏపీ.37 వై 2840 యజమాని ట్రిబ్యునల్ కు రాకపోవడంతో ఈ కోర్టు 09-10-

2015న వెలువరించిన ఉత్తర్వులలో అప్పీలులో అనవసరం కక్షిదారుగా నమోదు చేయబడ్డాడు. అయితే ట్రిబ్యునల్ ముందు హాజరు కాకపోవడంతో అతనికి ప్రతికూలంగా అప్పీలు కొట్టివేత ఈ అప్పీలు నిర్వహణ యోగ్యత మీద చూపే ప్రభావానికి సంబంధించి ఈ కోర్టు మేకా చక్రరావు వర్సెస్ ఎలుబండి బాబూరావు ఉరఫ్ (అలియాస్) రెడ్డెమ్మ కేసులో ధృఢీకరించిన తీర్పు సూచిస్తుంది. ఈ విషయంలో కూడా నమోదు చేయడం జరిగింది.

ఒకటో ప్రతివాదికి నోటీసు అందజేసినప్పటికి కోర్టుకు రాకుండా ఉండిపోయాడు. రికార్డు లోని విషయాలను పరిశీలించాము.

**4.** ఇరు పక్షాల ఉమ్మడి అంగీకారంతో,'ఆలస్యం మాఫీ' దరఖాస్తును అనుమతిస్తూ, అన్యధా సమంజసంగా ఉంటే అప్పీలు నెంబరు చేయవలసిందిగా రిజిస్ట్రీని ఆదేశించిన తర్వాత కోర్టు ముందుకు వచ్చిన దానిపై తుది విచారణ చేపట్టాము.

**5.** ఇక ఇప్పుడు ప్రమాదం జరిగిన విధానం పరిశీలిస్తే, ట్రిబ్యునల్ తీర్పులో పేర్కొన్నదేమిటంటే, మృతురాలు ప్రయాణిస్తున్నా ఆటో తప్పిదమేమీ లేదని, ట్రాక్టర్–ట్రైలర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగింది. ఆటొకి భీమా పూచీ ఉందనే విషయంలో ఎలాంటి వివాదం లేదని, ఎందుకంటే ఎగ్జిబిట్ బి1 ట్రాక్టర్ భీమా పాలసీ మరియు ఎగ్జిబిట్ బి2 ఆటో పాలసీ సర్టిఫికేట్, మరియు ఆటోకు భీమా పూచీ లేదని, అయితే ట్రాక్టర్–ట్రైలర్ కి భీమా పూచీ ఉందని సాక్షులు ఆర్.డబ్ల్యుఎస్.1 మరియు 4 మౌఖిక సాక్ష్యం స్పష్టం చేస్తోంది.

రికార్డులో నమోదయిన సాక్ష్యాలు, ట్రాక్టర్–ట్రైలర్ యజమాని అయిన ఆర్ డబ్ల్యు–4 వాంగ్మూలంతో సహ పరిశీలిస్తే. అతనికి సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం ఇంకా యజమాని–సహ– డ్రైవర్ గా ఉన్న కారణంగా ఇన్సూరెన్స్ సంస్థ ఆధార పడ్డ అతని తండ్రి వాగ్మూలం

ఆధారంగా కూడా జరిమానా చెల్లించాల్సి వచ్చిందని, వి.సి.ఆర్. రిపోర్ట్ నెంబరు .2128386 తేదీ.22-02-2008 ప్రకారం వ్యతిరేకించబడింది కూడా అనగా రవాణా చేయని డ్రైవింగ్ లైసెన్స్ తేలికపాటి వాహనం ఇంకా అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ ఆర్. డబ్ల్యు-3 నిందారోపణని పురస్కరించుమని ఆ విధంగానే సాక్ష్యమివ్వబడిందని, ఇంకా అందు నుండే ట్రయల్ కోర్టు పూర్తిగా ఇన్సూరర్ ని బాధ్యత నుంచి పూర్తిగా విముక్తి గావించింది. వాస్తవానికి, పాలసీ ప్రమాదాన్ని గనక ఒకసారి కవర్ చేసినట్లయితే, ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ స్వరన్ సింగ్ అండ్ అదర్స్, యస్. ఇయ్యప్పన్ వర్సెస్ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ మరియు కుసుమ్ లతా. వర్సెస్ సత్ బీర్ కేసులో ఇవ్వబడ్డ తీర్పుల ప్రకారం,ఇన్సూరర్ చెల్లించి రాబట్టుకోవాలి మరియు ఇది పాలసీ రహిత కేసు మాత్రమైతే కాదు ఎందుకంటే రావాణేతర తేలికపాటి వాహనం మరియు ట్రాక్టర్-ట్రైలర్ తేలికపాటి వాహనం మరియు అది ప్రత్యేకంగా వ్యవసాయక *ప్రయోజనాలకా లేక మారేతర వ్యాపార ప్రయోజనాలకా అన్న విషయం తెలియజేయదానికి* పర్మిట్ దాఖలు చేయలేదు. ఇంకా ఒకవేళ వ్యాపార పరమైన ప్రయోజనం కోసమని అనుకున్నా తేలికపాటి వాహనం రవాణా కలిగి ఉండకపోవడం వల్ల, ఇన్సూరర్ బాధ్యత నుంచి తప్పించుకోజాలదు కేవలం అతను ట్రాక్టర్-ట్రైలర్ కి డ్రైవరు-సహ-యజమాని అని, క్లెయిమ్కు సంబంధించి అన్యవ్యక్తి (థర్డ్ పార్టీ) బాధ్యత విషయాని కొస్తే మాత్రం చెల్లించి రాబట్టు కోవడం చేయాల్సిందే. ఆ ప్రకారంగా, ట్రాక్టర్-ట్రైలర్ సంబంధించిన ఇన్సూరర్ ని చెల్లించి రాబట్టుకొనే మేరకు ట్రిబ్యునల్ నిర్ణయాన్ని స్థిర పరుస్తూ సదరు బాధ్యత నుంచి విముక్తి గావించే ట్రిబ్యునల్ నిర్ణయాన్ని రద్దు పరుస్తున్నాము.

**6.** ఇక వివాదగ్రస్తమైన క్వాంటమ్ (రాశి భాగం) విషయానికొస్తే, క్లెయిమ్ మెంట్స్ ముగ్గురూ డిపెండెంట్లు కారు; వివాదాస్పద విషయం మినహాయిస్తే రెండో క్లెయిమ్ మెంట్ ని వయస్సు 19 సంవత్సరాలుగా చూపినప్పటికీ, ఆమె మృతురాలి అవివాహిత కూతురు

మరియు చెవిటి వ్యక్తిగా చూపబడింది, మూడో క్లెయిమ్ మెంట్ యుక్త వయస్సురాలు మరియు వివాహమైన కూతురు, డిపెండెంట్ కాదు. మొదటి క్లెయిమ్ దారు యుక్త వయసుడైన కుమారుడు డిపెండెంట్ కాదు. వ్యవస్థిత న్యాయం (సెటిల్డ్ లా) ప్రకారం, డిపెండెంట్లు ఇద్దరి కన్నా అధికంగా ఉన్నట్లయితే, వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం 1/3వంతు తీసివేయాల్సింది. అయినా క్లెయిమ్ అనేది డిపెండెన్సీ ఆధారంగా పరిశీలించ బడుతుంది, మరియు క్లెయిమ్ మెంట్స్ గాని వారిలో ఎవరైనా గాని డిపెండెంట్స్ లేనట్లయితే మృతురాలు జీవించి గనక ఉండి ఉంటే వాళ్లకి ఏమేర కంట్రిబ్యూషన్ అందించేది అన్న విషయం మాత్రమే పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది తప్ప డిపేండెన్సీ కాదు.

పై వాటిని మరియు మరి ప్రత్యేకంగా, సర్వోన్నత న్యాయస్థానం సరళ వర్సెస్ ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పోరేషన్ కేసులోని తీర్పులో 30 నుంచి 33 వరకు ఉన్న పేరాలలో వ్యక్తి గత ఖర్చుల నిమిత్తం సగం మొత్తం తీసేయాలని, ఎందుకంటే డిపెండెంట్ ఒక్కరే ఉన్న కారణముగా అని స్పష్టపరచింది.

రెండో క్లెయిమ్ మెంట్ ఇంకా ఇతరులు డిపెండెంట్లు కారు మరియు వాళ్లకి మృతురాలి కంట్రిబ్యూషన్ మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి తప్ప మొత్తము డిపెండెన్సీ కాదు. ఒకవేళ అలాంటి కేసే గనక అయితే, మృతురాలు స్థానికంగా చేపల విక్రయదారినని చెప్పుకుంటూ, ఆమె గృహిణి గాను మరియు గృహిణికి గృహ సంబంధి కంట్రిబ్యూషన్ లతా వాధ్వా వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ప్రకారం నెలకు కనిష్టంగా రూ.3000/-(మూడు వేల రూపాయలు)లు తీసుకోవాలి మరియు 'ప్రమాద ఘటన తేది వరకు, అంటే 17-02-2008 వరకు అన్న అభిప్రాయ వ్యక్తీకరణ ప్రకారం దగ్గర దగ్గరగా ఏడు సంవత్సరాల దామాషా పెంపుదల రూ.3700/-(మూడు వేల ఏడు వందల రూపాయలు)ల చొప్పున తీసుకున్నా ఇంకా వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం సగం తగ్గించినా, అది నెల వచ్చేసరికి రూ.1850/-(ఒక వెయ్యి ఎనిమిది వందల ఏభై రూపాయలు)ల కి చేరుతుంది.

మరియు క్లెయిమ్  మెంట్స్ కు మృతురాలి కంట్రిబ్యూషన్ రూ.2,88,600/-( రెండు లక్షల ఎనభై ఎనిమిది వేల ఆరు వందల రూపాయలు) (రూ.1850 X 12 X 13 (గుణకం సరళ వర్మా తీర్పులో (పైన పేర్కొన్న) మృతురాలి వయస్సు ననుసరించి, 48 సంవత్సరాలు), రూ.25,000/-( ఇరవై ఐదు వేల రూపాయలు)లు  అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మరియు రాజేష్ మరియు ఇతరులు వర్సెస్ రబ్బీర్ సింగ్ మరియు ఇతరులు కేసులో స్పష్టం చేసిన విధంగా రూ.10,000/-(పది వేల రూపాయలు) ఆస్తి నష్టం (లాస్ ఆఫ్ ఎస్టేట్) మొత్తం  రూ.3,23,600( మూడు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల రూపాయలు)కు చేరుతుంది, మరియు ట్రిబ్యునల్ ఇచ్చిన పరిహారం రూ.2,82,000/-( రెండు లక్షల ఎనభై రెండు వేల రూపాయలు)లు  7% వార్షిక వడ్డీతో ఇవ్వాలిసిందిగా ఆదేశించిన పరిహారాన్ని పైన పేర్కొన్న రాజేష్ కేసులోని తీర్పు ప్రకారం రూ.3,24,000/-( మూడు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు)లు 7.5% వార్షిక వడ్డీతో పరిహారం పెంచడమైనది.

**7.** తదనుసారం మరియు ఫలితంగా, అప్పీలును కొంత భాగం వరకు అనుమతిస్తూ సమష్టి-వ్యక్తి చెల్లింపు బాధ్యతతో ఇన్సూరర్ మరియు ఇన్సూర్డ్ (ప్రతివాదులు 1 మరియు 2) ఇన్సూరర్ క్లెయిమ్ మెంట్స్ కు చెల్లించేలా ఆ తర్వాత ఇన్సూర్డ్ వద్ద నుంచి వసూలు చేసుకునే విధంగా తీర్పు చేయడమైనది. ప్రస్తుత రెండో ప్రతివాది సదరు మొత్తాన్ని నెలరోజుల లోపల డిపాజిట్ చేయాల్సిందిగా ఆదేశించడమైనది, లేని పక్షంలో క్లెయిమ్ మెంట్స్ అమలు పరచి వసూలు చేసుకోగలరు. పైన పేర్కొన్న యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ లేహ్రు అండ్ నన్ జప్పన్ కేసులో సుప్రీం కోర్టు వెలువరించిన విస్పష్ట తీర్పులో చేసిన సూచనల ప్రకారం అలా వ్యవహరించడానికి ఇన్సూరర్ కు అర్హత ఉందని, చెల్లించే మొత్తాలు డిపాజిట్ చేయకున్నా లేక ఏమాత్రం ఇంత వరకు

చెల్లించకపోయినా లేక బ్యాలెన్సు డిపాజిట్ చేయకపోయినా ట్రిబ్యునల్ ని ఆశ్రయించవచ్చు, తగిన ఆర్టీఎని ఏ నేర వాహనాన్ని రిజిస్ట్రర్ చేయవద్దని మరియు నేరం వాహనాన్ని గాని ఇతర ఇన్సూర్డ్ ఆస్తిని గాని జప్తు చేయాలని ఆదేశించాలని కోరుతూ, అమలు మరియు వసూలు నిమిత్తం హామీ ఇచ్చేలా అవే ఉత్తర్వులలో లేక యం.వి యాక్ట్ 1988 లోని రెవిన్యూ రికవరీ కింద జప్తు చేయాల్సిందని ఆదేశించాలని మరియు సదరు జప్తు ఆర్డర్ చేసే వరకు డిపాజిట్ మొత్తాన్ని క్లెయిమ్ దారులకు పంచవద్దని ట్రిబ్యునల్ కు సూచించాల్సింది. అయినా, ఆ తర్వాత, ట్రిబ్యునల్ క్లెయిమ్ మెంట్స్ ల మొత్తాలను ఆపివేయడం గాని, నిలిపి ఉంచడం గాని చేయరాదు, ఏదైనా అవసరార్ధం ఉపసంహరణకు అనుమతించడం మినహా వారి వారి నిలువ మొత్తాలను వేరు వేరుగా జాతీయ బ్యాంకులో ఫిక్సెడ్స్ డిపాజిట్ లో జమ చేయాలి. ట్రిబ్యునల్ తీర్పులోని మిగతా నియమ నిబంధనలు అమల్లో ఉంటాయి. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు.

**8.** తదనుసారం అప్పీలు కొంతవరకు అనుమతిస్తున్నాము, పరిహారాన్ని రూ.2,82,000 ( రెండు లక్షల ఎనభై రెండు వేల రూపాయలు) నుంచి రూ.3,24,000 (మూడు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు) వరకు పెంచుతూ మరియు వార్షిక వడ్డీని 7% నుంచి 7.5% వరకు మరియు పరిహారం మొత్తంలో రెండో క్లెయిమ్ మెంట్స్ కు సగం మరియు మిగిలిన సగం క్లెయిమ్ మెంట్స్ 1 మరియు 3కు సమ భాగాలుగా కేటాయిస్తూ తీర్పు చేయడమైనది.

**9.** ఇతర పిటిషన్లు, ఏదైనా పెండింగ్ లో ఉంటే, అవి ముగించడమైనది.

డాక్టర్ బి. శివ శంకర రావు, న్యాయమూర్తి

తేదీ: 06-11-2015